తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 11 జనవరి 2026

పేజీలు : 8

Follow :




## అర్హులైన పేదలకు పింఛను పెంచాలి..

## ప్రజల మన్ననలు పొందేలా సేవలు అందించాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** రుచికరమైన స్వీట్స్,స్నాక్స్ అందజేస్తున్న మిఠాయి పొట్లం వారు జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో ఏర్పాటు చేసిన తమ బ్రాంచ్ ను ఎంజీ రోడ్డులోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని నూతన భవనంలోకి మార్చిన తమ బ్రాంచ్ ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రజల మన్ననలు పొందేలా సేవలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మిఠాయి పొట్లం వారి అన్ని రకాల స్వీట్స్, హోమ్ ఫుడ్స్ ను పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, రవి కుమార్,ప్రముఖులు సింగిరికొండ రవీందర్, కక్కిరేణి శ్రీనివాస్, రాచర్ల కమలాకర్,చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, కర్నాటి రవీందర్, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** పట్టణంలోని వాగ్దేవి హై స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు, భోగి పండ్లు పోయడం, గంగిరెద్దుల ఆటలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే చిన్నారులతో హరిదాసు వేషధారణ గావించడమే కాకుండా భోగి మంటలు, గొబ్బిలు, రంగు రంగుల ముగ్గులు, గంగిరెద్దుల ఆట, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నవి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాల. జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ నిడిగొండ. గంగాధర్ లు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల కలయిక అని, భవిష్యత్ తరాల వారికి మన సంప్రదాయాలు,కట్టుబాటులు, పండుగలు గుర్తు ఉండేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుర్కకాశ కార్మికుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి కృతజ్ఞతలు..



**నాంపల్లి మండలం (జనంసాక్షి)** తెలంగాణ తుర్కకాశ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా, నాంపల్లి మండలం, నిమ్మిళ్ళగూడెంలో ఈరోజు హర్షాతిరేకాలతో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాల్లో తుర్కకాశ కార్మికుల సమస్యలు, వారి దయనీయమైన జీవన స్థితిగతులు గురించి ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్సీ శ్రీ నెల్లికంటి సత్యం కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. తుర్కకాశ కార్మికుల పట్ల చిత్తశుద్ధితో గళం విప్పిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారి సేవలను పాల్గొన్నవారు కొనియాడారు. మా కార్మికుల సమస్యల పైన ఎనలేని కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్ గారికి మరియు జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు షేక్ సలావుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు, షేక్ రంజాన్ గ్రామ పెద్దలు, షేక్ అబ్దుల్ రహీం. షేక్ ఖాదర్. షేక్ లతీఫ్. షేక్ సైదులు. షేక్ ఇస్మాయిల్ షేక్ మంజూర్. షేక్ నసీరుద్దీన్. షేక్ రహీం మరియు తుర్కకాశ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తుర్కకాశ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ స్థాయిలో సానుకూల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మదర్సా మిస్బా ఉల్ ఉలూం నూతన అధ్యక్షుడిని సన్మానించిన ఈద్గా కమిటీ



**దేవరకొండ, జనవరి 10 (జనంసాక్షి)** దేవరకొండ పట్టణంలో ఎంతో ఘన చరిత్ర కలిగిన మదర్సా మిస్బా ఉల్ ఉలూం నూతన అధ్యక్షుడు మొహమ్మద్ సాదిక్ అలీ సహాబ్ కు స్థానిక ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీముద్దీన్, మాజీద్ మౌలానా శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ముస్లిం సోదరులు, ఇమామ్, మౌజన్లు, ఉలేమాలు కలిసి తనను మదర్సా మిస్బా ఉల్ ఉలూం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరినీ కలుపుకొని పోయి మదర్సా అభివృద్ధికి పాటుపడతానని, అందరి సహాయ సహకారాలు మదర్సా కు ఉండాలని నూతన అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు. దేవరకొండ ప్రాంతం ముఖ్యంగా ముస్లిం సమాజం జమియత్ ఉలేమా నేత, ముస్లిం మత పెద్ద,ప్రముఖులు ముఫ్తి జావీద్ హుస్సేన్ రహమతుల్లా ఆలై ఓ పెద్దదిక్కును కోల్పోయిందని ,మా అందరికి దిక్సూచిగా ఉన్న వ్యక్తి మా మధ్య లేకపోవడాన్ని తాము జీర్ణించుకోలేక పోతున్నామని, వారు లేరన్న నిజాన్ని నమ్మలేకపోతున్నామని, భగవంతుడు వారికీ స్వర్గప్రాప్తిరస్తు కలుగజేయాలనీ తెలిపారు. అనంతరం శాంతి సామరస్యాలు వెల్లి విరియాలని, ప్రజలందరూ సౌభ్రాతృత్వంతో మెలగాలని,అపోహాలు, అపార్థాలు దూరం చేసి అందరిలో ప్రేమ భావాన్ని పెంపొందించాలని దుఆ చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఇలియాస్ పటేల్, దస్తగిరి, ఖాజామొయినొద్దీన్, మునీర్, సులేమాన్, యూసుఫ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాసభకు సంఘీభావంగా ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కుడకుడ సమీపంలో మణికంఠ టౌన్ షిప్ నుంచి ప్రారంభమై కొత్త బస్టాండ్, శంకర్ విలాస్ సెంటర్, కల్నల్ సంతోష్ బాబు విగ్రహం,పిఎస్ ఆర్ సెంటర్, ఖమ్మం క్రాస్ రోడ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.






# ఉపాధి హామీ పథకంలో మార్పులతో పేదలకు అన్యాయం

**డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను రద్దు చేసి జీ రాం జీ పేరుతో నూతన బిల్లును తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు,ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని, పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ఖండించాలని డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు అన్నారు.శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించి కొత్త పేరు పెట్టడమే కాకుండా పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దెబ్బతీసే విధంగా చేస్తూ కేంద్ర ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం నిధులు భరించాలనే మార్పులు చేయడం వల్ల ఈ పథకాన్ని రాష్ట్రాలకు భారంగా మారి రద్దు చేసే అవకాశం ఉందని అన్నారు.కార్పొరేటు సంస్థలకు మేలు చేసే విధంగా గ్రామీణ కూలీలు పట్టణాలకు వలస పోయే విధంగా కేంద్రం పథకంలో మార్పులు చేసిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ ఆదేశాల మేరకు ఈ నెల 20 నుంచి జిల్లాలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పథకాన్ని తిరిగి తీసుకు వచ్చేవరకు ఈ పోరాటాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అంజలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, నల్గొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు,అక్కినపల్లి జానయ్య, సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ధారవత్ నాగు నాయక్, చిరివేళ్ళ శబరి, సాజిద్ నీడ్స్, రాపర్తి నాగరాజు, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ప్రభుత్వ కళాశాలకు మైక్ సెట్ వితరణ చేసిన ఎం బి ఐ సంఘం వెంకట పుల్లయ్య

**కల్లూరు జనవరి 10 (జనంసాక్షి)**
తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే వారి జ్ఞాపకాలను సమాజానికి అంకితం చేయడమే నిజమైన కృతజ్ఞత.అలాంటి ఆదర్శప్రాయ నిర్ణయంతో ముందుకొచ్చారు భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సంగం వెంకటపుల్లయ్య. తన తండ్రి సంగం శంభయ్య వర్ధంతి సందర్భంగా, తల్లి తిరుపతమ్మ, తండ్రి శంభయ్య జ్ఞాపకార్థంగా తాను విద్యాభ్యాసం చేసిన కల్లూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆంప్లిఫైర్, మైక్ ను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వెంకటపుల్లయ్య మాట్లాడుతూ తనను ఈ స్థాయికి తీసుకొచ్చినది విద్యే.ఆ విద్య లభించిన కళాశాలకు తన వంతు సహకారం అందించడం నా బాధ్యత" అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి, కష్టపడితే ఏ స్థాయికైనా చేరవచ్చని, లక్ష్యాన్ని నిర్ధారించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని ప్రేరణాత్మక మాటలతో మోటివేషన్ కల్పించారు. ఒక ప్రభుత్వ అధికారి స్థాయికి చేరిన వ్యక్తి, తన తల్లిదండ్రుల జ్ఞాపకాలను విద్యార్థుల భవిష్యత్తుతో అనుసంధానం చేయడం అక్కడి విద్యార్థులకు మాత్రమే కాకుండా సమాజానికే ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా "తల్లిదండ్రుల ఆశయాలే మన జీవిత దిశ" అన్న సందేశం విద్యార్థుల మనసుల్లో బలంగా నాటుకుపోయింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి షకీలా భాను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం



మిలీనియం సభ్యులు, డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ లయన్ వెంకట పుల్లయ్య, లయన్ రఘు రామ్ చేతుల మీదుగా ఆంప్లిఫైర్, మౌత్‌ను కళాశాల ప్రిన్సిపాల్ షకీలా భాను, లెక్చరర్ కె శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు కె. శ్రీనివాసరావు, కె. కిరణ్ కుమార్, జె.వి.ఎల్. ప్రసన్న, టి.పుల్లారావు, బి.శ్రీరాములు, జి. జ్యోతి, కలావతి, నాగరాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# జయ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని జయ ఒలింపియాడ్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాఠశాల స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొని వివిధ రంగులతో విభిన్నమైన ముగ్గులను వేశారు.వందలాదిమంది విద్యార్థులు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీల అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, స్కూల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.మన పండగల గొప్పతనాన్ని, విశిష్టతను తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హాలియాలో ధనుర్మాస ప్రత్యేక పూజలకు భక్తుల రద్దీ

**హాలియా, జనవరి 10 జనంసాక్షి:**
ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా చివరి శనివారం పురస్కరించుకొని హాలియా సాయి ప్రతాప్ నగర్‌లోని స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాలియా పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఉదయం భగవద్ ఆరాధన, అష్టోత్తర శతనామ తులసి అర్చన, సేవా కాలం, మూలమంత్ర హోమం అనంతరం తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించబడింది. గత 25 రోజులుగా కొనసాగుతున్న అష్టాక్షరి సహిత సుదర్శన లక్ష్మి నరసింహ హోమం ఈ నెల 12న 27వ రోజు ముగియనుండగా, ఆ రోజు మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవాలయం ట్రస్ట్ చైర్మన్ స్థానాచార్యులు గోవర్ధనం రాఘవాచార్యులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పల రవీందర్, సింగరికొండ కిషన్, శ్రీనివాసరావు, మనాది రవీందర్, శ్రీలత, అరుణ, చంద్రకళ, లావణ్య, సుమలత, మహాలక్ష్మి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, జనవరి 10(జనంసాక్షి)**
సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి ఆర్డీవో కృష్ణారెడ్డి సర్పంచ్ పల్లెపాటి నాగరాణి రాజలింగం, వార్డు సభ్యులు పబ్బాల స్వాతి, ఎర్ర మమత, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విఠల్ వెంకటేష్, సల్ల పాండు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎర్ర మహేష్, నాయకులు పబ్బాల నర్సింహా, బండిరాల శివ పాల్గొన్నారు..



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

## మరొకరి పరిస్థితి విషమం

**టేకులపల్లి,జనవరి 10(జనంసాక్షి):**
ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలతో పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన శనివారం రాత్రి ఇల్లందు,కొత్తగూడెం ప్రధాన రహదారిలోని తొమ్మిదో మేలు తండా, 6 మైలు తండా మధ్యలో చోటు చేసుకుంది.టేకులపల్లి పోలీసుల కథనం ప్రకారం టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామానికి చెందిన చిలక బత్తిన రవి (45), గండమల్ల భిక్షం ఇరువురు తాపీ మేస్త్రీలు. పాకాల కొత్తగూడెం ఏరియాలో తాపీ మేస్త్రి గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు వారం క్రితం వెళ్లారు. ఆదివారం చర్చికి రావాల్సిన సందర్భంలో ఇంటికి తిరిగి వస్తుండగా ఆరవ మైలు సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రోడ్డు ప్రక్కన గల చెట్టును ఢీ కొట్టడంతో చిలక బత్తిన రవి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం వెనుక వైపు కూర్చున్న గండమల్ల భిక్షం కు తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. వెంటనే క్షతగాత్రుని ఇల్లందు ప్రభుత్వం వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. రవి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన రవికు భార్య,కూతురు ఉన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

**ఇసుక లారీలు వేగంతో బెంబేలెత్తుతున్నారు**

సమ్మక్క సారలమ్మ మేడారం జాతర మూలాన ఇసుక లారీలన్నీ ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారి నుంచి అతివేగంతో నిత్యం వందలాది లారీలు రవాణా జరుగుతున్నాయి. ఇతర వాహనాలపై ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు బెంబేలెత్తుతున్నారు. సీమలదండులా వెళుతున్న ఇసుక లారీలు అతివేగంతో ఓవర్టేక్ చేస్తూ






ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తూ, గ్రామాలలో సైతం వేగం తగ్గకుండా వెళ్తునటాన్ని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ క్రమంలో లారీలు రాత్రి సమయాలలో ద్విచక్ర వాహనదారులపై పడుతున్న లైట్ ఫోక్సలకు అదుపుతప్పి ప్రమాణాలు జరుగుతున్న సంఘటనలు మధ్యకాలంలో విపరీతంగా పెరిగిపోయాయి. ప్రమాదాలకు కారణం అవుతుంది ఇసుక లారీలపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయి

**రూరల్ సీఐ,డి మధు**



**మధిర, జనవరి 10 (జనంసాక్షి):** మధిర మండలం దెందుకూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ను మానసిక ఒత్తిడిని తగ్గించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని రూరల్ సీఐ,డి మధు, అన్నారు.గుర్రం సత్యం వారి ప్రాంగణంలో శనివారం రోజున క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి పండుగ ఈ క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడా వేడుకలకు ముఖ్య అతిథిగా రూరల్ సిఐడి మధు హాజరై, ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను రూరల్ సిఐడి మధు పరిచయం చేసుకొని, పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రూరల్ సీఐ డి మధు మాట్లాడుతూ, క్రీడలతో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం కలుగుతాయన్నారు. శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను ప్రోత్స హించడం సంతోషంగా ఉందని తెలిపారు. క్రీడలు సమన్వయం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, స్ఫూర్తి, పోటీతత్వం,సమన్వయ ఆకర్షణీయంగా ఉందని,.క్రీడల్లో గెలుపోటములు సహజమే అయినా,క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే నిజమైన విజయం అని ఆయన స్పష్టం చేశారు బాధ్యత లతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపుతూ ఉత్సాహంగా పాల్గొనడ హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహ కమిటీ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## 200 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**టేకులపల్లి,జనవరి 10(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని మంగలి తండా సమీపంలో పాయం గుంపులో ఓ ఇంట్లో 200 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించడానికి నిల్వ ఉంచడంతో ఎన్ఫోర్స్మెంట్, సివిల్ సప్లై అధికారుల ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం పట్టుకున్నారు. 400 బస్తాలు రేషన్ బియ్యం అక్రమంగా తరలించడానికి ఇంట్లో సిద్ధంగా ఉండడంతో పట్టుకున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఏఎస్ఐ జి వెంకట కృష్ణ, సివిల్ సప్లై ఆర్ ఐ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా

# ప్రతి ఇంటి పై రెపరెపలాడాలి





**మధిర, జనవరి 10 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమం పై గ్రామ శాఖ అధ్యక్షులకు, సర్పంచ్లకు తెలియజేయడమైనది జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జీలు ప్రభావతి రెడ్డి, తలపురెడ్డి నాగిరెడ్డి, పల్లెపాటి కృష్ణ, జంగం రమేష్ పిలువునిచ్చారు ఆ ఈ నెల26 నుంచి 30 వరకు ఈ కార్యక్రమాన్ని పల్లెల్లో ప్రతి ఇంటి మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన పనులను గ్రామ ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ నీ ఇంకా భలోపేతం చేయాలని శ్రేణులకి పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ×కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, గ్రామ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు ఐక్యతను చాటుతాయి

**బిజెపి జిల్లా నాయకులు బోడ పుణ్యానాయక్**



**టేకులపల్లి,జనవరి 10(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతంలోని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యతను చాటుతాయని బిజెపి జిల్లా నాయకులు బోడ పుణ్య నాయక్ అన్నారు. మండల పరిధిలోని ఐదు గ్రామ పంచాయతీల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.టాస్ వేసి, మొదటి బంతి ఆడి ఆటను ప్రారంభించారు. ఈసందర్భంగా పూనియా నాయక్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కై ఏర్పాటు చేసుకున్న గ్రౌండ్ ఎంతో విశాలంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండటం తననెంత గానో ఆకర్షించిందని, ఇలాంటి టోర్నమెంట్స్ జరుపుకోవడం వల్ల వ్యక్తులకి,ప్రాంతాలకి మధ్య తారతమ్య భేదాలు తొలగుతాయని,నిత్య జీవితం లో కూడా ఆటలు ఆడేవారు ఎంతో ఉల్లాసంగానూ సంతోషంగానూ ఉంటారని అన్నారు.బద్దు తండా, కుంటల్లా,పెట్రాం చెలక,ఎర్రాయి గూడెం, మొక్కం పాడు గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహించే ఈ క్రికెట్ టోర్నమెంట్ కోసం వచ్చిన యువకులందరూ క్రీడలతో పాటు భవిష్యత్తుమీద కూడా దృష్టి సాధించాలని, గ్రామీణ ప్రాంత యువకులు ఉన్నత విద్యలలో, క్రీడల్లో కూడా ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు.అదేవిధంగా బద్దుతండ సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ మాట్లాడుతూ యువకులందరూ సంయమనంతో, సోదర భావంతో, ఉత్సాహంగా తమ తమ ప్రతిభను మెరుగు పరుచుకునే విధంగా మెసలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊకే రామకృష్ణ, ఉపసర్పంచ్ భూక్య కాంతారావు, భూక్య నైజాం, పాల్తియా జబ్బార్ లాల్, వార్డ్ మెంబర్ ఈసం ప్రసాద్, బానోత్ అమర్సింగ్, బానోత్ భాస్కర్, నాయకులు రవి రాథోడ్, సేవాలాల్ సేన కృష్ణ, సునావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచలో ఘనంగా రక్తదాన శిబిరం



**చింతకాని, జనవరి 10 (జనంసాక్షి)** చింతకాని మండల బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి పుట్టినరోజు సందర్భంగా బిజెపి కార్యకర్తలు, సహచరులు మరియు శ్రేయోభిలాషులు రక్తదాన శిబిరాన్ని నాగులవంచ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగులవంచ గ్రామపంచాయతీ సర్పంచ్ నారాగని రాంబాయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండా గోపి మాట్లాడుతూ 25 మంది రక్తదానం చేశారని, కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం పుట్టినరోజు నాడు పేదలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నామని, ఈ సంవత్సరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి దాదాపుగా 25 మంది రక్తదానం చేయడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రోగ్రెసివ్ రిక్రగ్నైజ్డ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి శాంతయ్య,సామినేని అప్పారావు, ఆలస్యం రవి, రౌతు అప్పారావు, కందరు పోయిన కొండలరావు,అంబటి




సైదేశ్వర రావు, వంకాయలపాటి త్రివేణి, వంకాయలపాటి శివ, సామినేని బాబురావు, అంబటి లచ్చయ్య,కోపూరి నవీన్,కాసాని బుచ్చిబాబు, అన్న పోగు తిరుపతిరావు, అంబేద్కర్ నాగరాజు యువకులు తదితరులు పాల్గొన్నారు. బిజెపి నాయకులు కోరిపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శి మంగయ్య, అనగాని రామారావు, సత్యనారాయణ, పామర్తి శ్రీను సత్తెనపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి ఖమ్మం జిల్లా పురపాలక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి - కేటీఆర్

**❍ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసిన కేటీఆర్ ❍ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న - మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం , జనవరి 10 (జనంసాక్షి):**
బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ దిశానిర్దేశం మేరకు వచ్చే మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే ప్రక్రియకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే అందులో భాగంగా శనివారం హైదరాబాద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాల పైన కేటీఆర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు



వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే లు కందాల ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, చంద్రావతి, హరిప్రియ, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ లైబ్రరీ కమిటీ ఛైర్మన్ దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు మంజుల, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## నున్నా మణి వైద్య చికిత్సకు రూ.2.50లక్షల ఎల్ వోసీ మంజూరు

**కల్లూరు జనవరి 10 (జనంసాక్షి)**
కల్లూరు మండల పరిధిలోని పడమరలోకరం గ్రామానికి చెందిన నున్నా మణి అత్యవసర వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ 2.50 లక్షలు ఎల్ వో సి మంజూరు అయినాయి. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫార్సు మేరకు నున్నా మణి వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన ఎల్ఓసి పత్రాలను టీజీఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో అత్యవసర వైద్య చికిత్స విజయవంతం కావాలని, నున్నా మణి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ అనారోగ్య స్థితి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వెంటనే ఎల్ఓసి మంజూరు చేయించి, ఆర్థికంగా అండగా నిలిచిన టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబుకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి ,మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## కల్లూరు మినీ స్టేడియంలో జిల్లా ఖో ఖో జట్ల ఎంపికలు



**కల్లూరు జనవరి 10(జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్లూరు మినీ స్టేడియం క్రీడా మైదానంలో ఖమ్మం జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల ఖో ఖో జిల్లా జట్టుల ఎంపికలు శనివారం జరిగాయి .ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి బాలురు 78 మంది బాలికలు 60 మంది. మొత్తం 138 మంది జిల్లా ఖో ఖో ఎంపికల్లో పాల్గొన్నారు. ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ నిర్వాకులు పరిపూర్ణ కిషోర్ రెడ్డి ఖమ్మం వారి ఆధ్వర్యంలో క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించారు. బాలికల జట్లకు క్రీడా దుస్తులు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు నరాల సాంబశివరెడ్డి దంపతులు. బాలురకు క్రీడా దుస్తులు బానోతు చిరంజీవి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు 20 మంది న్యాయమే కదా పాల్గొని ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్ క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగినది. ఖమ్మం జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీర రాఘవయ్య ఈసీ మెంబర్స్ సున్నం ప్రసాద్ చలమాల కృష్ణయ్య వెంకటేశ్వరరావు కాంట్రాతి రాధాకృష్ణ తలప రెడ్డి గౌతమ రెడ్డి, ఎం గోపాల్ నవీన్ పాషా కోటి బాలికల ఇన్చార్జెస్ అనంతలక్ష్మి తులసి పాల్గొన్నారు. ఈ పోటీలకు ఎంపికైనటువంటి క్రీడాకారులకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం వారిచే శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయించి రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాలనిఅభినందించారు.

### హాలియా, అనుముల ప్రాంతాల్లో నేడు విద్యుత్ నిలిపివేత

**హాలియా, జనవరి 10 జనంసాక్షి:**
అనుముల పాల కేంద్రం వద్ద 100 ఐఎం డిటిఆర్ (ఆఖీ) షిఫ్టింగ్ పనుల నిర్వహణ కారణంగా నేడు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 04:30 గంటల వరకు 33/11 కేవీ హాలియా సబ్‌స్టేషన్‌కు చెందిన 11 కేవీ అనుముల ఫీడర్‌పై విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు విద్యుత్ శాఖ ఏఈ వి ధనరాజ్ కుమార్ తెలిపారు. ఈ వ్యవధిలో అనుముల వ్యవసాయం, అనుముల వారిగూడెం గ్రామాల్లో విద్యుత్ అందుబాటులో ఉండదని.. కావున గృహ, వాణిజ్య పారిశ్రామిక వినియోగదారులు విద్యుత్ అంతరాయం పట్ల సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నారు.

స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో

# ఘనంగా సంక్రాంతి సంబురాలు






**ఖమ్మం, (జనంసాక్షి):**
స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందుగానే చిన్నారుల కేరింతల నడుమ, హరిదాసుల ఆటపాటలతో, భోగిమంటలతో అంబరాన్నంటేలా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా పల్లె వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులు, గొబ్బెమ్మలు, గాలి పటాలు, బొమ్మల కొలువు, పిండి వంటకాలతో పాటు విద్యార్థుల హరిదాసుల వేషధారణలు, గంగిరెద్దుల ఆటలు మన సంస్కృతి, సాంప్రదాయలతో అందరిని ఆకట్టుకున్నాయి. బంతి పూలు, చెఱుకు గడలు, మామిడి తోరణాలతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంక్రాంతి వేడుకలకు అద్భుతమైన వేదికగా మారింది. సంక్రాంతి సంబరాలలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా మరియు గ్రామాలలో రైతుల వ్యవసాయం సమృద్ధిగా జరిగి కొత్త పంటలు ఇంటికి వచ్చినందున భోగి, మకరసంక్రాంతి మరియు కనుమని జరుపు కుంటామంటూ పతంగుల మాదిరిగా ఆకాశమంత ఎత్తులకు వెళ్ళి ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ మన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులను, గురువులను మరచిపోకుండా విద్యను అందించిన స్కూల్‌కు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకరావలంటూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలు, సంస్కృతి, సాంప్రదాయలు అందిస్తూ పండుగల గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా ప్రణాళికలు చేస్తున్నామంటూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. కొండా అన్విత మాట్లాడుతూ పండుగల ద్వారా గ్రామీణ సంస్కృతి, భారతీయ సంప్రదాయాలు విద్యార్థులకు తెలియ జేస్తూ నాణ్యమైన విద్యను అందించడం రెజొనెన్స్ శ్రీనగర్ ప్రత్యేకత అంటూ నేను ఇదే స్కూల్‌లో చదివి నేడు డాక్టర్‌గా తీర్చిదిద్దబడినానని విద్యార్థులందరూ సాంస్కృతిక విలువలను నేర్చుకుంటూ ఉన్నతమైన చదువులు చదివి గొప్ప స్థాయికి వెళ్ళి మంచి సమాజ నిర్మాణానికి దేశాభివృద్ధికి పాటుపడాలని అంటూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, చిన్నారులకు భోగి పండ్లు పోసి, హారతి ఇచ్చి, హరిదాసులకు ధాన్యం దానం చేసి చిన్నారులు సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంతో కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.

# సహస్ర సంకల్ప యాత్ర ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజలు

**సోమనాథ్ ఆలయం పై దాడి జరిగి నేటికీ వెయ్యేళ్ళు**

బూర్గంపహాడ్ జనవరి 10 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమనాథ్ క్షేత్రం నుండి సహస్ర సంకల్పయాత్ర ప్రారంభం సందర్భంగా బూర్గంపహాడ్ బిజెపి శ్రేణులు శనివారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమనాథ్ ఆలయంపై 1025 లో గజిని మహమ్మద్ దాడి చేసి జనవరి 2026 నాటికి 1000 ఏళ్ళు అయింది. 1951లో ఆలయ పుననిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తి అవుతున్న అమృత్తోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ సోమనాథ్ క్షేత్రంలో సహస్ర సంకల్ప యాత్ర ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పరిధిలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఓరుగంటి సురేష్ కుమార్ దేవులపల్లి



సాయి కామేశ్వరరావు, వై వెంకటేశ్వరరావు, జాదువల గోవర్ధన్, చుక్కపల్లి బాలాజీ, వెలిశెట్టి రామారావు, రవి పటేల్, పోలినీడి శ్రీనివాస్, వెలిశెట్టి సత్యనారాయణ, ఆంగోత్ సంతోష్ తదితరులు పాల్గొని శివనామస్మరణం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు

- పాఠశాల ప్రాంగణాల నిండా ముగ్గుల
- తోరణాలు ఆకట్టుకున్న బొమ్మల కొలువు
- భోగి మంటలు, తెలుగింటి పిండి వంటలు, సాంప్రదాయ దుస్తులతో సందడే సందడి
- గాలిపటాలు, చెరుకు గడలు, డు డూ బసవన్నలతో హుషారు









**ఖమ్మం, జనవరి 10, (జనంసాక్షి):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. భోగి, సంక్రాంతి, కనుమ సంబురాలు పాఠశాలలో హోరెత్తాయి. పాఠశాల ప్రాంగణాల నిండా ముగ్గుల తోరణాలు కనువిందు చేశాయి. విద్యార్థులు భోగి మంటలు వేసి సందడి చేయగా చిన్నారులకు భోగిపండ్ల వేడుక సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. బొమ్మల కొలువుతో చిన్నారులు హుషారుగా గడిపారు. హరిదాసులు, డు డూ బసవన్నలతో అలరించారు. సాంప్రదాయ తెలు గింటి పిండి వంటలు తయారుచేసి అందరికీ పంచి ఆత్మీయ ఆనందాన్ని కలుగజేశారు. చీరకట్టు, పంచ కట్టులతో చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో కలియ తిరుగుతూ హుషారుగా గడిపారు. పంట పొలాలలో రైతన్నలు నిర్వహిస్తున్న ప్రక్రియల సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చెరుకు గడలు, మామిడి తోరణాలతో పాఠశాల ఆవరణ మంతా అలంకరించి సంక్రాంతి సంబురాలను నయనానందకరంగా నిర్వహించారు. తెలుగు జానపద గేయాలకు విద్యార్థులు వేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. గాలిపటాలు ఎగరవేస్తూ విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. మూడు రోజుల పెద్ద పండుగ సంక్రాంతి వేడుకలతో విద్యార్థులు మురిసిపోయారు. విద్యార్థుల తల్లులకు,మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు పలు సామాజిక అంశాలపై వేసిన రంగవల్లులు ఆలోచింపచేసాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబురాలను మూడు రోజులపాటు నిర్వహించుకుంటున్నా ముమన్నారు. భోగి మంటలు అందరి జీవితాలలో నూతన ఉషస్సులను నింపుతున్నాయని , సంక్రాంతి సంబురాలు తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తున్నాయి అన్నారు . కనుమ పర్వదిన వేడుకలు అన్నదాతల జీవన నేస్తాల స్వాంతనను దశదిశలా చాటి చెప్పుతున్నాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఏకైక పర్వదినం సంక్రాంతి అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపుతున్నదని ప్రకృతి పరంగా కాలగమనం దక్షణాయనం నుంచి ఉత్తరాయణం వరకు ప్రయాణిస్తూ సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి నూతన కాంతులను అందించే ప్రస్థానం నవ ఉషస్సులను నింపుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రేస్ బాలికల కాలేజీలో సంక్రాంతి సంబరాలు

**కోదాడ, జనవరి 10,( జనంసాక్షి):** కోదాడ పట్టణం నయా నగర్ లో రేస్ బాలికల కాలేజీలో సంక్రాంతి సంబరాలు ముందస్తుగా ప్రారంభమైనవి! విద్యార్థినులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు.విద్యార్థినులు వేసిన రంగురంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత మాట్లాడుతూ పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు నేటి తరం విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో కళాశాలలో సంక్రాంతి పండుగ వేడుకలు ముందస్తుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పండగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. విద్యార్థినులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రైతు గుర్తింపు కార్డుకు ఆన్‌లైన్ చేసుకోవాలి- ఏవో



**కారేపల్లి, జనవరి10(జనంసాక్షి) :** భూమి పట్టాదార్ పాసు పుస్తకం కలిగిన రైతులు తప్పసరిగా రైతు గుర్తింపు కార్డుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బీ.అశోక్‌కుమార్ తెలిపారు. అన్ లైన్ దరఖాస్తుకు ఆదివారం తుది గడువు అని తెలిపారు. రైతులు పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాటు ఆధార్‌కు అనుసంధానించిన సెల్ పోన్ ను సమీపంలోని మీ సేవ సెంటర్‌కు వెళ్ళి రైతు నమోదు పక్రియ ను పూర్తి చేసుకోవాలని కోరారు. పీఎం కిసాన్ నగదు పైకం జమ కావటానికి ఇతర ప్రభుత్వ పథకాల వర్తింపు రైతు గుర్తింపు కార్డు తప్పని సరి అని అన్నారు. రైతులు తప్పని సరిగా రైతు నమోదుకు ఆన్‌లైన్ చేసుకోవాలనికోరారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు




**కోదాడ,(జనంసాక్షి):** భారత ప్రభుత్వం మరియు రక్షణ మంత్రిత్వశాఖ ప్రతిష్ఠాత్మకంగా న్యూఢిల్లీ లో ఇండియాగేట్ నుండి రాష్ట్రపతి భవన్ వరకు గల కర్తవ్య పథ్ లో అట్టహాసంగా నిర్వహిస్తున్న జనవరి 26, 2026 రిపబ్లిక్ దినోత్సవం వేడుకలకు 200 మందిని క్విజ్ పోటీల ద్వారా ఎంపికచేయడం జరిగింది. కోదాడ తేజ విద్యాలయలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు తుమ్మా బ్లెస్సీ స్నేహిత రెడ్డి , రామినేని సహస్ర క్విజ్ పోటీలలో పాల్గొని న్యూఢిల్లీ లో జనవరి 26న కర్తవ్య పథ్ లో జరిగే రిపబ్లిక్ దినోత్సవం వేడుకలు వీక్షించేందుకు అర్హత సాధించారు. భారత రక్షణ శాఖ నుంచి ఇద్దరు విద్యార్థులు చెరో 5000/- నగదు బహుమతిని కూడా అందుకుంటారు. వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలైన సందర్భంగా డిసెంబర్ 1 నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా భారత్ రక్షణ మంత్రిత్వశాఖ ఆన్లైన్ ద్వారా ఈ క్విజ్ పోటీలను నాలుగు అంశాలపై నిర్వహించడం జరిగింది. భారత అంతరిక్ష విజయాలు, క్రీడారంగంలో భారత విజయాలు , ఆత్మనిర్భర్ భారత్ , వందేమాతరం 150 సంవత్సరాల ప్రస్థానం అనే అంశాలపై (80) ప్రశ్నలు ద్వారా ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా 1,23, 045 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. వీరి నుంచి అత్యుత్తమ ప్రతిభ చూపిన 200 మంది విద్యార్థులను ఎంపిక చేసి న్యూఢిల్లీ లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుక కార్యక్రమాన్ని ప్రత్యేకంగా వీక్షించేందుకు ఆహ్వానించడం జరిగింది. ఎంపికైన ప్రతి విద్యార్థి తో పాటు ఒక సహాయకుడిని కూడా తీసుకువెళ్లే సౌకర్యం కల్పించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు ఇద్దరు ఎంపిక కావడం మాకు గర్వకారణంగా ఉందని ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి , డైరెక్టర్ సోమిరెడ్డి అభినందించారు.

## హలో కార్మిక చలో ఖమ్మం ఖిల్లాకు




**కోదాడ, జనవరి 10 (జనంసాక్షి):** వందేళ్ళ భారత కమ్యూనిస్టు పార్టీ ముగింపు సభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేక శ్రీనివాస రావు పిలుపునిచ్చారు శనివారం సూర్యాపేట జిల్లా ఏఐటియుసి విస్తృత కౌన్సిల్ సమావేశం కోదాడ సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నో పోరాటాల చరిత్ర గలిగిన ఎర్రజెండా పార్టీ ఈ దేశంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది .ఈ సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో లక్షలాదిమందితో జరిగే ర్యాలీ బహిరంగ సభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక కర్షక పేద ప్రజల పక్షాన 100 సంవత్సరాలుగా పోరాడుతున్న ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని దేశంలో ఎన్నో సుదీర్ఘ పోరాటాలు ఆందోళనలు నడిపి నేటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ముగింపు సభను జయప్రదం చేద్దామని ×ఇంటికో మనిషి ఊరుకో బండి చేయి చేయి కలుపుదాం ఖమ్మం ఖిల్లాకు నడుద్దాం× అని వారు కార్మికుల లోకానికి పిలుపునిచ్చారు వెట్టి చాకిరి వ్యతిరేకంగా బాంచన్ దొర నుండి బానిస సంకెళ్ళ విముక్తికై బంధువులు బట్టి తెలంగాణ సాయుధ పోరాటం ఉవ్వెత్తున నడిపిన ఘనత వందేళ్ళ సిపిఐదని అలాంటి చరిత్ర కలిగిన కమ్యూనిస్టు సభను జయప్రదం చేయడం ద్వారా నేటి పెట్టుబడిదారీ పాలకవర్గాలు చెంపపెట్టుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా నాయకులు షేక్ లతీఫ్ ,త్రిపురం సుధాకర్ రెడ్డి ,శ్యామల ,అశోక్, ఎస్ రాఘవరెడ్డి ఏ శ్రీనివాస్ ఎస్కే బాబు రాఘవులు కర్ల కాంతారావు జానీ కొండలు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో

# ఘనంగా ముగ్గుల పోటీలు





**ఖమ్మం, (జనంసాక్షి):** తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఈ రోజు ప్రభుత్వ ఎస్సీ బాలుర కాంప్లెక్స్ హాస్టల్స్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలకు టీఎన్జీవోస్ నాయకులు, మహిళా వసతి గృహ సంక్షేమ అధికారిణిలు మరియు వారి తరఫున ఒక విద్యార్థి, ఒక వర్కర్ చొప్పున పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, సంప్రదాయ కళలను ప్రోత్సహించడంలో ఇలాంటి పోటీలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, మహిళల సృజనాత్మకతకు ఇవి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు.మహిళా వసతి గృహ సంక్షేమ అధికారులకు ముగ్గులు పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ చాలా మంచిగా ముగ్గులు వేశారని, ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్టల్ వెల్ఫేర్ ఫోరం బాధ్యులకు మరియు హాజరైన ఉద్యోగులకు, విద్యార్థినీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య ఐక్యతకు చిహ్నంగా నిలుస్తాయని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీ విజేతలకు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బాలికల కళాశాల వసతిగృహం నేలకొండపల్లి, రెండవ బహుమతి బాలికల హాస్టల్ (ఏ) ఖమ్మం, మూడవ బహుమతి బిసి బాలికల కళాశాల వసతి గృహం (పాలేరు) ఖమ్మం కి వచ్చాయి.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ ప్రతి టీం కి 100 రూపాయలు చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, లలిత కుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, రాధికా రెడ్డి, మహిళా విభాగం కన్వీనర్ మృదుల, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్. విజయ, ఫోరం జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు, , వసతి గృహ సంక్షేమ అధికారులు ఎం.కోమలి, సిహెచ్ నాగమణి, పి.మాధురి, సరస్వతి, అస్రపునిషా బేగం, సునీత, వరలక్ష్మి, వినోద, పూలన్ దేవి, అనీఫున్, శ్రీలత, శివ, స్టాలిన్, కరుణాకర్,నరేష్, శ్రీనుబాబు, నాలుగో తరగతి సిబ్బంది అంజమ్మ, తిరుపతిరావు, అజారుద్దీన్, నరేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ జన్మనిస్తే , హెల్మెట్, సీట్ బెల్ట్ పునర్జన్మనిస్తాయి"

ఎంవిఐ వెంకటపుల్లయ్య

- ○వాహన చోదకుడి నిర్లక్ష్యం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతాయి..
- ○ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి..
- ○వాహనం నడిపే వారు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి..





**మణుగూరు, జనవరి 10 (జనంసాక్షి):** మణుగూరు మండలంలోని మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పినపాక బాలికల పాఠశాలలో, జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలును నిర్వహించారు. శుక్రవారం మణుగూరు బాలికల సంక్షేమ హాస్టల్లో భద్రాచలం ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు కో?కరిక్యులర్ యాక్టివిటీస్ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో, అదే విధంగా రోడ్డు భద్రతపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం కూడా అత్యంత అవసరమని తెలిపారు. ప్రస్తుతం పురుషులు మాత్రమే కాకుండా మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లే వాహన డ్రైవర్లుగా ముందుకు వస్తున్నారు. ప్రతి వాహన చోదకుడు తప్పనిసరిగా రోడ్డు పక్కన ఉన్న సూచిక బోర్డులు, సిగ్నల్స్ అర్థం తెలుసుకొని వాటిని కచ్చితంగా పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన ఉండటం వల్ల పిల్లలు నడిచేటప్పుడు, సైకిల్ తొక్కేటప్పుడు రోడ్డుకు ఎడమ వైపు వెళ్ళాలి తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణ నష్టం లేకుండా తమను తాము కాపాడుకోవచ్చని వివరించారు.అలాగే రోడ్డు ఆటస్థలం కాదని, రోడ్డుపై ఆటలాడకూడదని, ఒక వైపు నుంచి మరో వైపు దాటేటప్పుడు ఇరువైపులా చూసి వాహనాలు రాని సమయంలోనే జీబ్రా క్రాసింగ్ మీదుగా దాటాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు:**
అతివేగం, చరవాణి ఉపయోగిస్తూ వాహనం నడపటం, మద్యం లేదా నిద్ర మత్తులో వాహనం నడపడం వల్ల దూర ప్రయాణాల్లో విరామం తీసుకోకపోవడం, రోడ్డు మీద దృష్టి పెట్టకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని వివరించారు. అతి వేగంగా వాహనం నడిపితే బ్రేక్ వేసినా నియంత్రణ కాక ప్రమాదాలు జరిగి, డ్రైవర్తో పాటు ప్రయాణికులు, పాదచారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహన డ్రైవర్లకు నాణ్యమైన హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారికి సీట్ బెల్ట్ తప్పనిసరిగా ప్రాణాలు కాపాడుతాయని పేర్కొన్నారు. మన అశ్రద్ధ, అతివేగం వల్ల ఇతరుల జీవితాలు చీకటిమయం అవుతాయని అన్నారు.. ఈ సదస్సులో తెలుసుకున్న విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులు, సోదరులు, తోటి పిల్లలకు తెలియజేసి రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. సరిత,అసిస్టెంట్ ప్రిన్సిపాల్ జె. జయశ్రీ, ఉపాధ్యాయులు మమత, సుజాత, బి. జ్యోతి, కొమురమ్మ, నాన్ టీచింగ్ సిబ్బంది శ్రావణి, సరిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థికి ద్వితీయ బహుమతి

**ఖమ్మం, (జనంసాక్షి):**
రాష్ట్ర స్థాయి బాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025-26 లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ నెల 7, 8 మరియు 9 తేదీలలో మూడు రోజుల పాటు కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఈ పోటీల్లో త్రివేణి పాఠశాల 8వ తరగతి విద్యార్థి హరి చరణ్ ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది.హరి చరణ్ "క్రాప్ రెసిడ్యూ టు బయో అరోమాటిక్స్"అనే అంశంపై తన ప్రాజెక్టును ప్రదర్శించారు. వ్యవసాయ వ్యర్థాల నుండి బయో ఆధారిత రసాయనాలు ఎలా తయారు చేయవచ్చో వివరించిన తీరు న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో త్రివేణి పాఠశాల ఎప్పుడూ ముందుంటుందని, హరి చరణ్ సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. బహుమతి సాధించిన విద్యార్థిని పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ,సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్,పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న ,ముస్తఫా ,నయీమ్,ప్రాజెక్ట్ గైడ్ టీచర్ సుధాకర్ రావు,సైన్స్ ఇంచార్జ్ బాలాజీ ,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ,సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.



## సపరియలు చేసి కుటుంబం చెంతకు చేర్చి

**ఖమ్మం, (జనం సాక్షి):**
రెండు రోజుల క్రితం ఖమ్మం పట్టణ పాత బస్టాండ్ లో ఒక 40 సంవత్సరాల వ్యక్తి ఒంటి మీద బట్టలు లేకుండా అచేతన స్థితిలో పడిఉన్నాడు. పాత బస్టాండ్ అధికారులు, 1 టౌన్ పోలీసులు అన్నం సేవా ఫౌండేషన్ వారికి సమాచారం అందించగా, అన్నం శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లి ఆ వ్యక్తిని ఆశ్రమానికి తీసుకుని వచ్చి వైద్యం చేయించగా కోలుకొని తన పేరు అనంత శివకేశవ గుప్తా అని, ఊరు రాజేశ్వరాపురం అని, నేలకొండపల్లి మండలం, ఖమ్మం జిల్లా అని తన వివరాలు తెలిపాడు. అన్నం శ్రీనివాస రావు అతని కుటుంబ సభ్యుల ఆచూకీ తెలుసుకొని సమాచారం అందించగా ఈ రోజు అతనిని తీసుకెళ్లడానికి అతని తల్లి కందుకూరి పద్మావతి, మేనమామ వెంకటేశ్వర రావు రాగా, పాత బస్టాండ్ అధికారుల సమక్షంలో అనంత శివకేశవ గుప్తా ను అప్పగించడం జరిగింది. అతని తల్లి కథనం ప్రకారం ఇతను ఇంటి నుండి వెళ్ళిపోయి నెల రోజులు అవుతుంది. కనిపించకుండా పోయిన కొడుకుని తిరిగి చూసేసరికి కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు. ఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాస రావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# చేనేత హామీలను తక్షణమే అమలు చేయాలి

## బీజేపీ చేనేత సెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ చేనేత సెల్ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఒక లక్ష రూపాయల రుణమాఫీ, చేనేత భరోసా పథకం కింద సంవత్సరానికి రూ. 24 వేలు, త్రిఫ్ట్ ఫండ్, చేనేత సహకార సంఘాల ఎన్నికలు వంటి హామీలను తక్షణమే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. మూడో రోజు దీక్షలో భాగంగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేతల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే బీజేపీ తరపున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదిరెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవలింగం, చిక్క కృష్ణ, పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లెకాడి బసవయ్య, మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, రచ్చ సత్యనారాయణ, ఏలె శ్రీనివాస్, చింతకింది రమేష్, ఏలె బిక్షపతి, భారత భూషణ్, మంగళపల్లి శ్రీహరి, రుద్ర నరసింహ, భారత బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద భావజాల వ్యాప్తి సమాజానికి హానికరం

**○ఎదుర్కోవడం కోసం సామాజిక,ఆర్థిక, సాంస్కృతిక రంగంలో కృషి పెరగాలి**

**○ కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక విద్యార్థి యువజన మహిళా వ్యతిరేక విధానాలు**

**○ సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**



**భువనగిరి, జనవరి 10 (జనంసాక్షి)** గ్రామాల్లో బిజెపి మతోన్మాద భావజాల వ్యాప్తి రోజు రోజుకు పెరుగుతున్నది దీనిని అణిచివేయడం కోసం గ్రామీణ స్థాయిలో సాంస్కృతిక రంగంలో మన కృషి పెరగాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద భావజాల వ్యాప్తి అడ్డు అదుపు లేకుండా పెరుగుతుందని, కులం పేరుతో మతం పేరుతో మనుషుల మధ్య విషయాన్ని నింపి చీలికలు తీసుకొస్తుందని మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత మతోన్మాద భావాజాలం గ్రామీణ స్థాయిలో పెట్రేగిపోతుందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా బడా కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా గతంలో రైతుల పొట్టగొట్టే నల్ల చట్టాలను తీసుకురావడం, అనేక పోరాటాలు చేసి సాధించుకున్న లేబర్ కోడ్ లను నాలుగు చట్టాలుగా సవరణ చేయడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా పేరు మార్చుతూ చట్టాన్ని పూర్తిగా వ్యవసాయ కూలీలకు దూరం చేయాలని చూస్తుందని అదేవిధంగా విత్తన చట్టాన్ని తీసుకురావడం, విద్యుత్ సవరణ బిల్లును తీసుకురావడం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని ఆలోచనలు చేయడం అనేక రకాల ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకురావాలనే కుట్ర బిజెపి చేస్తుందని బిజెపి విధానాలు రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని గ్రామీణ స్థాయిలో రాష్ట్రాల హక్కులను కేంద్రం గుప్పిట్లో పెట్టుకుని పరిపాలన సాగిస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా బిజెపి చేస్తున్న మతోన్మాద రాజకీయాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు సాంస్కృతిక రంగంలో కృషి పెరిగి బిజెపి మతోన్మాద భావజాల వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మతోన్మాద భావజాలాన్ని పెంచుతూ మరొకవైపు కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ పరిపాలన సాగిస్తుందని రానున్న కాలంలో బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ మతం పేరుతో కులం పేరుతో బిజెపి చేస్తున్న రాజకీయాలను సిపిఎం గ్రామీణ స్థాయిలో ఎప్పటికప్పుడు ఎండగట్టాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్, సేవా , మహనీయుల జయంతులు, పండుగల ముసుగులో చాప కింద నీరుల గ్రామాల్లో పాకుతుంది. ప్రజల ఆలోచన మార్చి మతోన్మాద భావజాలాన్ని పెంచుతుంది. ఇది దేశానికి ప్రమాదకరంగా మారుతుంది అని మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని వారు అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరీ, ఎండి పాష, బొడ్డుపల్లి వెంకటేష్, గుండు వెంకటనర్సు, దోడ యాదిరెడ్డి, మద్దేపూరం రాజు, బోలగాని జయరాములు, అవ్వారు రామేశ్వరి , రాచకొండ రాములమ్మ ,ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్, గడ్డం వెంకటేష్ , మల్లేపల్లి లలిత, బల్గూరి అంజయ్య, కోట రామచంద్రారెడ్డి, గోశిక కరుణాకర్ మండల కార్యదర్శులు ధూపటి వెంకటేష్, పల్లెర్ల అంజయ్య పోతరాజు జహంగీర్, వేముల బిక్షం, ర్యాకల శ్రీశైలం, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.





## శాంతమ్మ చిత్ర పటానికి ఎమ్మెల్సీ నివాళి

**హాలియా, జనవరి 10 జనంసాక్షి:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుముల మండలం మదారిగూడెం గ్రామంలోని కె ఎస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం పేరూరు దేవస్థాన కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి తల్లి రిక్కల శాంతమ్మ దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి పాల్గొని, శాంతమ్మ చిత్ర పటానికి పుష్పగుచ్ఛం సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీతో పాటు మాజీ అనుముల మండల ఎంపీపీ ముఖ్య సలహాదారుడు సుమతి పురుషోత్తం, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, హజారి గూడెం మాజీ సర్పంచ్ కూన్ రెడ్డి వెంకట్ రెడ్డి (అబ్బిరెడ్డి), హాలియా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, హజారి గూడెం వార్డ్ సభ్యుడు గుంటక మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ పోశం శ్రీనివాస్ గౌడ్, హజారి గూడెం మాజీ ఉప సర్పంచ్ జలీల్, కొట్టాల శ్రీను, అచ్చిరెడ్డి, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐరీష్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**సూర్యాపేట (జనంసాక్షి):** మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐరీష్ ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ నందు గల ఆ స్కూల్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులకు ముగ్గుల పోటీలు, భోగి మంటలు కార్యక్రమాలను నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. మన పండుగలు, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నంద్యాల సృజనా రెడ్డి, టీచర్లు జ్యోతి, భవానీ, ఉదయశ్రీ, రాధిక, అస్మా, వర్షిణి, మౌనిక,స్టూడెంట్స్, సిబ్బంది సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జట్టు కెప్టెన్‌గా హాలియాకు చెందిన తేజు



**హాలియా, జనవరి 10 జనంసాక్షి:** నల్లగొండ జిల్లా హాలియా పట్టణానికి చెందిన చింతలచెరువు తేజు జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈనెల 12 నుండి 16 వరకు హర్యానా రాష్ట్రం పానిపట్‌లో జరగనున్న అండర్?17 (ాఉఈ) 69వ జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో తేజు తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. గత నవంబర్‌లో నల్లగొండలో నిర్వహించిన అండర్?17 (ాఉఈ) 69వ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జట్టు తరపున పోటీపడి మెరిసిన తేజు, ఉత్తమ ప్రతిభతో జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. జాతీయ పోటీలకు ఎంపిక కావడంపై ఆనందం వ్యక్తం చేసిన తేజు తన ఎంపికకు సహకరించిన నల్లగొండ జిల్లా ాఉఈ సెక్రటరీ విమల, సీనియర్ ఖఆ బొమ్మపాల గిరిబాబు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఫుట్‌బాల్ అకాడమీ కోచ్ లింగా నాయక్, నల్లగొండ జిల్లా ఫుట్‌బాల్ పేరెంట్స్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపాడు. ప్రస్తుతం తేజు జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఫుట్‌బాల్ అకాడమిలో శిక్షణ పొందుతున్నాడు.

# అర్హులైన వారికి పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి

## - రత్నపురం బలరాం

**భువనగిరి, జనవరి 10 (జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ మునిసిపల్ ఆఫీస్ వద్ద బాధితులతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఇచ్చిన హామీలలో ముఖ్యమైన చేయుత పథకం కింద వృద్ధాప్య, వింతంతువు, వంటరీ మహిళా లబ్ధిదారులం దరికీ పింఛన్లు పెంచి మంజూరు చేస్తామని 2,000/- నుండి 4,000/- లు వికలాంగులకు ప్రత్యేకంగా 4,000/- ల నుండి 6,000/- ల వరకు పెంచుతామని హామీ ఇచ్చి, నేటికీ ఒక్కటి కూడా కొత్త పెన్షన్ మంజూరు చేయకపోవడం, ప్రజలకు లేనిపోని హామీలు ఇచ్చి కాలయాపన చేస్తున్నారని, ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలను మభ్య పెట్టడం సిగ్గుచేటని ప్రజలకు ఏమి సమాధానం చెప్తారో తెలియజేయాలని మరియు ఇచ్చిన హామీల మేరకు చెప్పిన విధంగా తక్షణమే పింఛన్లు మంజూరు చేయగలరని ప్రజల పక్షాన మేము డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేష్ ,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు జె శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ , దుర్గాపతి లక్ష్మీ నారాయణ , జిల్లా కౌన్సిల్ మెంబర్ కోళ్ల బిక్షపతి , మేడి కోటేష్ , పదరాజు ఉమా శంకర్ రావు ,మంగు నరసింహారావు, బొర్రా రాకేష్ , పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్,యట వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, బండారు లోకేష్, రత్నపురం శ్రీశైలం, కొలిచెలిమ మల్లి కార్జున్, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, ఎదగాని సంతోష్, గౌటి రాజేష్, తుమ్మల నాగేష్, ఎరుపుల శివ, గాయపాక పృధ్వి,గాదె రాము, కాలుకుర్తి నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

పాలకవీడు (జనంసాక్షి)
పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. మండలంలో గుడుగుంట్లపాలెం గ్రామంలో రైతు వేదిక యందు, ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడం వల్ల కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చు. పీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి, బీమా,సబ్సిడీలు,రుణాలు, ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయి. ఒకే ఐడితో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుంది స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయి.ఫార్మర్ రిజిస్ట్రీకి అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ లింక్ అయ్యి ఉన్నటువంటి మొబైల్ నెంబరు తప్పనిసరిగా అవసరం. ఫార్మర్ రిజిస్ట్రీ మీ దగ్గరలోని మీసేవ కేంద్రము లేదా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిచే నమోదు చేసుకోవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమంలో బి. కళ్యాణ్ చక్రవర్తి,మండల వ్యవసాయ అధికారి ,వై.శ్రీకాంత్ ,వ్యవసాయ విస్తరణ అధికారి మరియు రైతులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే మా ప్రధాన అజెండా

## సర్పంచ్ వేమూరి సత్యనారాయణ

**మునగాల, జనవరి 10(జనంసాక్షి):** మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో వివిధ వార్డుల్లో వెలుగని వీధిదీపాల స్థానంలో కొత్తగా వీధిదీపాలను గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో శనివారం నూతన వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచి వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామంలో అపరిష్కృతంగా నెలకొని ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ఇటీవల గ్రామంలో ఉన్న బడిని గుడిని శుభ్రపరచి, డ్రైనేజీ పూడికతీతలను తీపించి డ్రైనేజీల వెంట బ్లీచింగ్ పౌడర్ ను చల్లించి, రహదారుల వెంట ఉన్న కంప చెట్లను



తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే గ్రామంలో నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా వీధులను డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శు భ్రపరుస్తూ గ్రామాన్ని కాంతివంతంగా చేయడంలో తమ వంతు కృషి చేస్తానని, అలాగే గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు, స్థానిక ఎమ్మెల్యే. ఉత్తమ్ పద్మావతి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్నిరకాల అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఇందుకు గ్రామ ప్రజల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## లబ్ధిదారులకు రూ. 1,47,000 విలువైన చెక్కులు అందజేత

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

**చండూరు జనవరి 10 (జనంసాక్షి)** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బంగారిగడ్డ గ్రామంలో శనివారం పంపిణీ చేశారు. గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.అనారోగ్యంతో బాధపడుతూ.. చికిత్స పొందిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం ఐదుగురు లబ్ధిదారులకు గాను రూ. 1,47,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.లబ్ధిదారులు
బోయపల్లి పద్మమ్మ: రూ. 23,500/- సుంకరి కళ్యాణి: రూ. 27,500/- పెద్దగోని సిసింద్రీ: రూ. 34,000/- అనిమల్ల అండాలు: రూ. 34,000/- సుంకరి ఎట్టమ్మ: రూ. 28,000/- తమ కష్టకాలంలో ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఇర్గి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి నర్సింహ్మా, సుంకరి శివనారి, బోయపల్లి సైదులు, పల్లె యాదయ్య, సల్వాది మహేష్, బొడ్డు అంజయ్య, బొడ్డు ముత్తయ్య, ఇర్గి నర్సింహ్మా, ఇర్గి సాల్మన్, పెద్దగోని యాదయ్య, నల్పరాజు కోఠి, నల్పరాజు రామస్వామి, ఇర్గి శ్రవణ్, నల్పరాజు పరమేష్, నల్పరాజు యాదయ్య, కాటేపల్లి శ్రీను, బోయపల్లి లింగయ్య, మాదగోని వెంకటయ్య, కర్నాటి యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

## సర్పంచ్ గుగులోత్ కోటేష్ నాయక్

**నూతనకల్ జనవరి 10 ( జనంసాక్షి)** మండల పరిధిలోని మాచనపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ గుగులోత్ కోటేష్ నాయక్ అన్నారు. శనివారం ఆయన స్వయంగా గ్రామంలో పర్యటిస్తూ రోడ్లపై పడి ఉన్న చెత్త, కాగిత కవర్లు,పిచ్చి చెట్లను తొలగించి గ్రామపంచాయతీ సిబ్బందితో రోడ్లను శు భ్రం చేయించడం జరిగింది గ్రామంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా గ్రామానికి కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తూ స్ట్రీట్ లైట్స్, తాగునీరు సమస్య లేకుండా చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్క కొమరయ్య యాదవ్ వార్డు, మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణ



**సూర్యాపేట(జనంసాక్షి):** సూర్యాపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్ గా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చి దరఖాస్తులను అందజేస్తున్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య మాట్లాడుతూ పార్టీ తరుపున పోటీ చేసే నాయకులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.వివిధ వార్డుల నుండి పోటీ చేయాలనుకునే నాయకులు తమ దరఖాస్తులను అందజేశారు.


# భవన నిర్మాణ కార్మికుల నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలకవీడు( జనంసాక్షి)** మండలంలో మిగడంపహాడ్ తండాలో సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ధనావత్ నెహ్రూ మాట్లాడుతూ,నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు నిధులను వెంటనే విడుదల చేసి, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను పరిష్క రించే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రూపావత్ ఏడుకొండలు,ఎస్.కె. మౌలాలి, రుతమ్మ, కోటేశ్వం రావు, గోపాల్, కపూర్యా, గ్రామ సర్పంచ్ భూక్య చందు, ఉపసర్పంచ్ భూక్యసక్రు,భవన నిర్మాణ కార్మికులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడిన, కోడిపందాలు నిర్వహించిన చట్ట పరమైన చర్యలు. ఎస్ఐ రవీందర్

**నేరేడుచర్ల(జనంసాక్షి)** సంక్రాంతి పండుగను పురస్క రించు కొని పేకాట ఆడిన, కోడిపందాలు నిర్వహించిన నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవీందర్ హెచ్చరించారు. గతంలో పేకాట ఆడి దొరికిన సత్తు అంజి, మల్ల యేసయ్య లను కేసు రిజిస్ట్రేషన్ చేసి బైండోవర్ చేయడం జరిగిందని,మరల సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలు, నిర్వహించకుండా వారిని పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు.



# నవభారత్ డిగ్రీ & పిజి కళాశాలలో సంక్రాంతి సంబురాలు

**భువనగిరి, జనవరి 10 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ & పీజీ కళాశాలలో ఈరోజు నిర్వహించి నటువంటి సంక్రాంతి సంబురాలలో విద్యార్థినీ విద్యార్థులు చాలా ఉత్సాహ భరితంగా పాల్గొనడం జరిగింది. విద్యార్థినులు అందరూ చాలా అద్భుతంగా రంగు రంగుల రంగవల్లులను అలంకరించడం జరిగింది.మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పండగ గొప్పతనాన్ని తెలియజేసేల వివిద రకాల ముగ్గులను వేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా కళాశాలలో జరిపినటు వంటి భోగి మంటల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది చివరగా ఈ కార్యక్రమానికి ప్రత్యేకమైన ఆకర్షణగా సాంప్రదాయ నృత్య రీతులను అనుకరిస్తూ తమ ఆటపాటలతో పతనీగులను ఎగురవేసి పరవశించడం జరిగింది ఈ





పోటీలలో విజేతలకు మొదటి బహుమతి 2000,రెండవ బహుమతి 1500,మూడవ బహుమతి 1000 రూపాయలు మరియు ఈ పోటిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి 500 రూపాయల చొప్పున 35 మందికి నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలలో ముఖ్య అతిదులుగ కళాశాల చైర్మన్ డా.వి సుకుమార్ రెడ్డి , కరస్పాండెంట్ ఎం సుభాష్ రెడ్డి పాల్గొనడం జరిగింది,అనంతరం



విద్యార్థులు గ్రూప్ డాన్స్ లతొ పరవశించి పోయారు.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎల్లేష్ మరియు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.



# వెంకన్న మృతి పార్టీకి తీరని నష్టం

**నూతనకల్ జనవరి 10 ( జనంసాక్షి)**

మండలం పరిధిలోని వెంకేపపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొమ్ము వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శనివారం వారు వెంకన్న పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేయడంతో పాటు వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ కార్యదర్శి గుగులోతు కృష్ణా నాయక్ మండల పార్టీ ఉపాధ్యక్షులు తోనకనూరి సైదులు గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కుంట్ల చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ బుచ్చి రెడ్డి, సర్పంచ్ లు జయ కుమార్,జటంగి నాగలక్ష్మి-గణేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల వీరారెడ్డి, పవన్ రెడ్డి, పాల్వాయి పరశురాములు, మెట్టు ఆనంతరెడ్డి, మిర్యాల నర్సయ్య,పాల్వాయి కార్తీక్, సుమన్, వెంకన్న, శ్రీను, చంద్రయ్య,మాతంగి రాములు, కృష్ణా, రాజశేఖర్, పాల్వాయి నాగయ్య, జహంగీర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# జాగృతి కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

**భువనగిరి, జనవరి 10(జనంసాక్షి)**



స్థానిక జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈ రోజు సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవం గా నిర్వహించారు. జాగృతి కళాశాలలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సంక్రాంతి పండుగ సందర్భంగా రంగవల్లుల పోటీలు, మెహందీ ఆర్ట్, భోగి మంటలు మరియు గాలి పటాలను ఎగురవేసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ వస్త్ర అలంకరణాలతో కనుల విందు చేసారు.రంగవల్లుల పోటీలో పాల్గొన్న విద్యార్థునులకు కళాశాల డైరెక్టర్ ఐ. నాగేందర్ బహుమతులను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటలను ప్రిన్సిపాల్ ఎస్. మల్లేశం , వైస్ ప్రిన్సిపాల్ ఏ. మణిపాల్ రెడ్డి ప్రారంభించారు.డీజే పాటలకు విద్యార్థులు నృత్యాలు చేస్తూ హోరేతిచ్చారు. మెహెంది ఆర్ట్ ను కూడా విద్యార్థులు చూడ ముచ్చటగా ప్రదర్శించారు. విద్యార్థులు గాలి పటాలతో సందడి చేసారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మల్లేశం, డైరెక్టర్ నాగేందర్రావు, వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ సి హెచ్. నవీన్, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**నూతనకల్ జనవరి 10( జనం సాక్షి)**

పట్టాదారు పాసు పుస్తకము కలిగిన ప్రతి ఒక్క రైతు కూడా కేంద్ర ప్రభుత్వం వారు ప్రస్తుతము ప్రవేశ పెడుతున్న భూధార్ పథకము, భవిష్యత్తులో వ్యవసాయపరంగా ప్రవేశపెట్టబోయే వివిధ పథకాల లబ్ధి పొందుట కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి అని ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి జానయ్య అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ దగ్గరలోని ఏ మీసేవా సెంటర్ లో కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ జనవరి 16 తారీకు లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొనని రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందుటకు అనర్హులుగా పరిగనింప బడతారు కావున భూమి పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని అన్నారు.



# కమ్మ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**మిర్యాలగూడ, జనవరి 10,( జనంసాక్షి ):**

మిర్యాలగూడ పట్టణంలో ని వైదేహి వెంచర్ లో శనివారం కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను డివిజన్ నాయకులు వింజం శ్రీధర్ నివాసంలో ఆవిష్కరించారు. కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పినపాక ప్రభాకర్ రావు మాట్లాడుతూ సామాజిక సేవలో పాల్గొంటూ ప్రజల మన్నన పొందాలని అన్నారు. కమ్మ సామాజిక వర్గంలో ఉన్న పేదవారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కనకాల శివాజీ, డీజిల్ అధ్యక్షుడు మువ్వ అరుణ్ కుమార్, మిర్యాలగూడ టౌన్ ఉపాధ్యక్షులు పూనాటి లక్ష్మీనారాయణ, గుండపనేని దుర్గాప్రసాద్, ,ప్రధాన కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణ చౌదరి (బాబి),పరిమి రామావతారం, సాదినేని శ్రీనివాసరావు, చలసాని హరి కట్టకల్యాణ్, ముఖేష్, , శంకర్ రావు,,రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ క్యాడర్ సమాయత్తం కావాలి

**- జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి**

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**

ఈనెల 18న ఖమ్మం పట్టణంలో సిపిఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సిపిఐ క్యాడర్, సానుభూతిపరులు సమాయత్తం కావాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. శనివారం బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ లౌకిక శక్తులను ఏకం చేసేందుకు ఈ బహిరంగ సభ తోడ్పడుతుందన్నారు.రైతులు కార్మికులు పేదల సమస్యల పరిష్కారానికి సిపిఐ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నీరుగారిచేలా కేంద్ర ప్రభుత్వం మార్పులు చేయడానికి తప్పు పట్టారు.అన్ని వర్గాల ప్రజలు భారీగా హాజరై సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకురాళ్లు సుందరి పద్మ, బండి ప్రమీల, లలిత, జ్యోతి, హసీనా, రవళి, ఆస్మా, శైలజ, బేబీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోట్లపహాడ్ గ్రామానికి బాడీ ఫ్రీజర్ బాక్స్ అందజేత

**దాతలుగా యువత ముందుకు రావడం హర్షనీయం సర్పంచ్ చిన్న లింగయ్య**

**పెన్ పహాడ్ జనవరి 10 (జనంసాక్షి) :**

మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన యువకులు ముందుకొచ్చి గ్రామానికి 80 వేల విలువచేసే బాడీ ఫ్రీజర్ బాక్స్ ను శనివారం గ్రామ పంచాయతీకి అందించారు గ్రామంలోని యువకులంతా కలిసి గ్రామానికి కావాల్సిన అవసరాలను తీర్చడం కోసం చేయూతను అందించడం హర్షనీయమని స్థానిక సర్పంచ్ చిన్న లింగయ్య అన్నారు గ్రామంలో నూతన మార్పులు తీసుకొస్తున్న ఎడవెల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అఖిల్ రెడ్డిని ఆయన ప్రశంసించారు ఇప్పటికే గ్రామంలోని ప్రజలకు మంచినీటిని అందించడానికి 12 లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్ నిర్మాణం, లక్ష 50 వేల తో వీధి దీపాల కోసం ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేయడం, ప్రస్తుతం ఎడవెల్లి యాదిరెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి ఎడవెల్లి వెంకటమ్మ, కుమారుడు ఎడవెల్లి క్రాంతి కుమార్ రెడ్డి, ఎడవల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80 విలువైన బాడీ ప్రిజర్ బాక్స్ అందించారని తెలిపారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తరఫున వారికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారపు సురేష్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# పశుపోషకులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి**

**పెన్ పహాడ్ జనవరి 10 (జనం సాక్షి) :**



.మండల పరిధిలోని లింగాల గ్రామంలో సూర్యాపేట జిల్లా పశు గణభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో శనివారం పశువులకు గర్భకోసి వ్యాధి నివారణకు ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ పశువైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పశు పోషకులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న మాట్లాడుతూ పశువులకు సంక్రమిస్తున్న గర్భకోశ వ్యాధి నివారణకు ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగిందని, పశువులకు తగిన చికిత్సలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో 35 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణకు చికిత్స నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పొనుగోడు పశు వైద్యధికారి డాక్టర్ శ్రీకాంత్, గోపాల మిత్ర సూపెర్వైజర్ లింగయ్య,గోపాల మిత్రలు షేక్ మహబూబ్ అలీ,మాతంగి సైదులు, వెంకన్న,వివిధ పార్టీల నాయకులు తాళ్లపల్లి మధు,మామిడి చంద్రం, జూకూరి గాంధీ,మజ్జిగపు నర్సిరెడ్డి,మామిడి కృష్ణయ్య,రైతులు యడవెల్లి క్రిష్ణ రెడ్డి,మామిడి సర్వయ్య,మామిడి అంజయ్య కలమ్మా,బొల్లం మల్లయ్య,షేక్ చందూపాషా,మామిడి వెంకన్న పాల్గొన్నారు...